క్లుప్తంగా



నెల్లూరుకు వచ్చిన రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆప్కాప్ చైర్మన్ కొండూరు అనిల్‌బాబు

–నెల్లూరు(సెంట్రల్)

శివాలయంలో పూజలు



ప్రత్యేక అలంకరణలో పరమేశ్వరుడు

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం శ్రీసిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న పరమేశ్వరునికి భక్తులు గురువారం విశేష పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించారు.

సీడీపీఓ మృతికి సంతాపం



జైనకుమారి (ఫైల్)

ఆత్మకూరు: ఆత్మకూరు ఐసీడీఎస్ సీడీపీఓగా పనిచేస్తున్న జి.జైనకుమారి మృతి చెందారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆమె చెన్నైలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. ఆమె మృతి పట్ల ఏసీడీపీఓ వినీలత, సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, కేశవ నారాయణమ్మ, నాగేశ్వరి, విజయలక్ష్మి, కస్తూరి, రమాదేవి, పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ, రమణమ్మ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

సాగరంలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సోమశిల: ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలతో అనంతసాగరం బిట్–2 సచివాలయం పరిధిలో జగనన్న సంక్షేమ పథకాలను వివరిస్తూ 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు బట్రెడ్డి జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ శోభ, నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన పథకాలను వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సహకార సంఘాల అభివృద్ధికి తోడ్పాటు



మాట్లాడుతున్న డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ తిరుపాలురెడ్డి

కలిగిరి: ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి పూర్తి తోడ్పాటును అందిస్తోందని కావలి డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ తిరుపాలురెడ్డి తెలిపారు. మండలంలోని కృష్ణారెడ్డిపాళెంలో ఉన్న కేడీపాడు పీఏసీఎస్ కార్యాలయంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు పంట రుణాలు ఇవ్వడంతోపాటు ఎరువులను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ములకా శ్రీనివాసులు రెడ్డి, డైరెక్టర్ మార్తుల ఓబులరెడ్డి, సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ సూర్యనారాయణ, సీఈఓ ఖాజామస్తాన్, నాయకుడు నలతాటి యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

సంగం: స్థానిక శాఖా గ్రంథాలయాన్ని గురువారం గ్రంథాలయ సంస్థ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ అహ్మద్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించి లైబ్రేరియన్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 56వ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14 నుంచి ప్రారంభమయ్యాయని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రంథాలయాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు.

హుండీ కానుకల లెక్కింపు

సంగం: స్థానిక సంగమేశ్వరస్వామి ఆలయంలో ఈఓ వరప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. జూన్ నుంచి నవంబర్ వరకు భక్తులు స్వామి, అమ్మవార్లకు సమర్పించిన కానుకలను లెక్కించారు. 5 నెలల 19 రోజులకు గాను రూ.73,492 ఆదాయం ఆలయానికి సమకూరినట్లు తెలిపారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

- ఉత్సాహంగా 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం



చేజర్ల: వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, నాయకులు



కొండాపురం: 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు



దుత్తలూరు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు



కలిగిరి: పోలంపాడులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



జలదంకి: జమ్మలపాలెంలో..



సోమశిల: మంచాలపల్లిలో..

చేజర్ల: సంక్షేమ పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పీర్ల పార్థసారథి అన్నారు. గురువారం మండలంలోని ఆదూరుపల్లి సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును అధికారులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులమతాలు, రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన మరోసారి పదవి చేపట్టాలని, ఇందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులునాయుడు, సర్పంచ్‌లు చేవూరి నారాయణమ్మ, ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు రామచంద్రయ్య, రవీంద్రనాయుడు, రామకృష్ణారెడ్డి, శీనయ్య, ఈఓపీఆర్డీ రామయ్య, పంచాయతీ కార్యదర్శి అచ్చి ఆంజనేయులు, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

కొండాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర అన్నారు. అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గరిమెనపెంట సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును సచివాలయం వద్ద ఆవిష్కరించారు. అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ యారం నరసింహారావు, నాయకులు యారం వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

మంచాలపల్లిలో..

సోమశిల: అనంతసాగరం మండలం మంచాలపల్లి గ్రామంలో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు అంజయ్య, దశరథరామిరెడ్డి, వెంకటేశ్వర్లు, నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుపరిపాలన

దుత్తలూరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెంకటంపేటలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి పేదవాడికి భరోసా చేకూరిందన్నారు. మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, నందిపాడు సొసైటీ అధ్యక్షుడు మండ్ల శివ, వెంకటంపేట, పాపంపల్లి సర్పంచ్‌లు పెరుమాళ్ల సుజాత, కనసాని ఆదెమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఎస్తేరమ్మ, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి నరసింహారెడ్డి, నాయకులు ఎల్‌పీ మాల కొండారెడ్డి, పోలక సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, పెరుమాళ్ల వెంకటేశ్వర్లు, ఓబుల్‌రెడ్డి, చుండి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి

కలిగిరి: ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పోలంపాడు సచివాలయం పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో జగనన్నను మరలా ముఖ్యమంత్రిని చేసుకోవడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ వెలుగోటి మధు, నాయకులు అంకిరెడ్డి, అక్కపునాయుడు, ప్రసాద్, రాధాకృష్ణారెడ్డి, తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

జలదంకి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో కులమతాలు, పార్టీలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని జలదంకి సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని జమ్మలపాళెం సచివాలయ పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. గత నాలుగున్నరేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను నాయకులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు మేదరమెట్ల శివలీల, సర్పంచ్ బుర్రి శ్రీవేణి, నాయకులు రావి ప్రసాద్‌నాయుడు, గుర్రం జగ్గయ్య, ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, సురె వెంకటశేషారెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, బోడిమండ్ల కృష్ణారెడ్డి, గుమ్మడి రమేష్, చెరెడ్డి మస్తాన్‌రెడ్డి, దాకా గోపాల్‌రెడ్డి, సింగమనేని మాధవరావు, గడ్డం కేశవులు, వంటేరు లక్ష్మీనరసారెడ్డి, పులిం బాబుల్‌రెడ్డి, పసుపులేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజల ఇంటి ముంగిటకే అందుతున్నాయని పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని మెప్మా సచివాలయం (7, 8, 9 వార్డుల) పరిధిలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జి.వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్, షేక్ సర్దార్ మాట్లాడుతూ సచివాలయ పరిధిలో రూ.28.73 కోట్లకుపైగా అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందాయని తెలిపారు. తొలుత సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. సభ అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. వార్డుల్లో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల వివరాలను తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సయ్యద్ నౌషాద్‌బేగం, పి.రాధికారెడ్డి, కె.రమాదేవి, కామాక్షయ్యానాయుడు, గంధళ్ల వేణు, శివకోటారెడ్డి, మహబూబ్‌బాషా, నాయకులు కె.కిషోర్, కె.చిన్నపరెడ్డి, సయ్యద్ జమీర్, కొండా చిన్న వెంకటేశ్వర్లు, కలాం, సాధిక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వాసిలిలో..

ఆత్మకూరురూరల్: మండలంలోని వాశిలిలో గురువారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు పెమ్మసాని ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా గ్రామంలో అర్హులైన పేదలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెలిక రమా హరిబాబు, ఉప సర్పంచ్ గంగా పద్మనాయుడు, నాయకులు బొడ్డు గిరినాయుడు, ఏఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

జనరంజక పాలన

అల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో జనరంజక పాలన అందిస్తున్నారని సచివాలయ కన్వీనర్ చేజర్ల వెంకటేశ్వర్లు అన్నారు. అల్లూరు మండలంలోని నార్త్ మోపూర్ సచివాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, నాయకులు కేతిరెడ్డి సుబ్బారెడ్డి, జెట్టి విజయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బసినేనిపల్లి సచివాలయంలో..

సీతారామపురం(ఉదయగిరి): మండలంలోని బసినేనిపల్లి సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రంగసుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ పల్లె విజయమ్మ, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు: మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి



ఆత్మకూరురూరల్: సంక్షేమ పథకాల కరపత్రం అందజేస్తున్న ఎంపీపీ తదితరులు



అల్లూరు: నార్త్ మోపూర్ సచివాలయంలో..



ఉదయగిరి: బసినేనిపల్లి సచివాలయంలో..

ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు



భీమవరంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

మర్రిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ప్రజల ముంగిటకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు. మర్రిపాడు మండలం భీమవరం గ్రామంలో రెండో రోజు గురువారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాల లబ్ధిని కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు.

సొంత నిధుల అందజేత

'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి భీమవరం ఎగవూరుకు చెందిన కూచి పద్మ కుమార్తె జ్యోత్స్న మృతిచెందిన సమాచారం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.50 వేలు ఆ కుటుంబానికి అందజేశారు. పద్మకు అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలుసుకుని తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, పొంగూరు సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, నాయకులు తిరుపాల్‌నాయుడు, చెవుల శ్రీనివాసులు, రామరత్నారెడ్డి, బొర్రా వెంకటేశ్వరరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన పోస్టల్ సేవలు



సంగం: తపాలాశాఖ ద్వారా ప్రజలకు మెరుగైన పోస్టల్ సేవలు అందిస్తున్నట్లు ఆ శాఖ ఆత్మకూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అహ్మద్ హుస్సేన్ అన్నారు. గురువారం సంగంలోని ఉప తపాలా కార్యాలయంలో అనుమసముద్రంపేట, గుంపర్లపాడు, సంగం గ్రామీణ పోస్టల్ ఉద్యోగులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్‌స్థాయి గ్రామీణ తపాలా ఉద్యోగులు పోస్టల్ సేవల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సంగం సబ్ పోస్టుమాస్టర్ కె.అనుదీప్, మెయిల్ ఓవర్‌సీర్ సీహెచ్ వెంకయ్య, జీడీఎస్ స్టాఫ్, స్థానికులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరురూరల్: తపాలా శాఖ ఆత్మకూరు సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ అహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు, అనుమసముద్రంపేట, గుంపర్లపాడులలో గురువారం తపాలా శాఖ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్‌సీర్ సీహెచ్ వెంకయ్య, సంగం సబ్‌పోస్ట్‌మాస్టర్ అనుదీప్, జీడీఎస్ సిబ్బంది, ఆయా ప్రాంతాల తపాలా శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనకాలనీలో ఆధార్ నమోదు

జలదంకి: మండలంలోని తిమ్మసముద్రం గిరిజనకాలనీలో గురువారం ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన కుటుంబాలకు ఆధార్ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆధార్ కార్డులు లేని వారిని గుర్తించి వారికి ఆధార్ కార్డులు అందిస్తామని తెలిపారు. ఆధార్ కార్డులో తప్పులు ఉన్న వారికి వాటిని సరిచేయించారు. కార్యక్రమంలో యానాది సంఘాల మహా కూటమి రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మాలకొండారెడ్డి, గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయంపు కనకయ్య, పొట్లూరి మాల్యాద్రి, తలపల శివ పార్వతి, గిరిజనులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ బాధ్యతల స్వీకరణ

జలదంకి: జలదంకి నూతన ఎంపీడీఓగా గురువారం బత్తిన సింగయ్య తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన దొరవారి సత్రం ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై జలదంకికి వచ్చారు. జలదంకి ఇన్‌చార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ బాబు కావలి ఎంపీడీఓ కార్యాలయ ఏఓగా నియమితులయ్యారు. నూతన ఎంపీడీఓ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.

కులగణన సర్వేకు ప్రత్యేక అధికారులు

ఉదయగిరి: మండలంలో త్వరలో నిర్వహించనున్న కులగణన సర్వే పర్యవేక్షణకు కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఎంపీడీఓ డి.ఈశ్వరమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అప్పసముద్రం, కొండాయపాళెం సచివాలయాలకు ఈఓపీఆర్డీ ఎన్.మల్లికార్జునను, తిరుమలాపురం, వెంగళరావునగర్‌కు ఎంఈఓ–2 తోట శ్రీనివాసులును, ఉదయగిరి బిట్–1, ఉదయగిరి బిట్–2లకు పీఆర్ ఏఈ శ్రీనివాసరాజును, కృష్ణంపల్లి, నేలటూరులకు ఏపీఓ బి.శ్రీనివాసరావును, బండగానిపల్లె, శకునాలపల్లిలకు ఏఓ ఆంజనేయులునాయక్‌ను, ఉదయగిరి బిట్–3, జి.చెరువుపల్లి సచివాలయాలకు ఏపీఎం ఎండీ ఖాజారంతుల్లాను నియమించామని తెలిపారు. వీరు వలంటీర్లను, సచివాలయ సిబ్బందిని సమన్వయం చేసుకుని సర్వే పక్కాగా నిర్వహించాలని పేర్కొన్నారు.

ఆర్‌ఎస్సార్‌లో మలేషియా వర్సిటీ బృందం



ఆర్‌ఎస్సార్ బృందంతో చర్చిస్తున్న మలేషియా వర్సిటీ అధికారులు

బిట్రగుంట: బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను మలేషియా వర్సిటీ (యూనివర్సిటీ మలేషియా కేలన్‌టన్) అధికారులు డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్‌కరీం, డాక్టర్ మొహమ్మద్ ఆరీవుల్లా గురువారం సందర్శించారు. విద్య, పరిశోధనా సంబంధిత అంశాలపై పరస్పర సహకారం, సమాచార మార్పిడికి అవసరమైన చర్చల కోసం కళాశాలకు విచ్చేసిన యూఎంకే అధికారులు కళాశాలలోని వివిధ విభాగాలు, విద్యార్థులకు కల్పించిన వసతులు, అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దిన గ్రంథాలయం, ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో వివిధ అంశాలపై ముచ్చటించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి కళాశాల అధికారులతో వివిధ అంశాలపై చర్చించారు. విద్య, పరిశోధనలపై సహకారం, సమాచార మార్పిడికి సంబంధించి కళాశాల డైరెక్టర్ డాక్టర్ రాజారెడ్డి, ప్రిన్స్‌పాల్ డాక్టర్ వీరనారాయణ రెడ్డి, కళాశాల ఏవో రమణా రెడ్డి, అన్ని విభాగాధిపతులతో చర్చించారు. చర్చల అనంతరం ఆర్‌ఎస్సార్ విద్యార్థులకు మలేషియా వర్సిటీలో శిక్షణనిచ్చేందు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాత్మకంగా అభివృద్ధి, సంక్షేమం



రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మేకల సుజాత

బిట్రగుంట: బోగోలు మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతోపాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ మేకల సుజాత తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలతో పాటు మండలంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, సచివాలయాల వారీగా ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తులపై ఎంపీపీ శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. సచివాలయాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. జగనన్న లేఅవుట్‌లలో గృహనిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జక్కేపల్లిగూడూరులో ఇటీవల భూముల రీసర్వే పూర్తవడంతో కొత్తగా మంజూరైన పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబ్బారావు, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, నాగులవరం పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకే మాల్యాద్రి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఊరికి గ్రంథాలయం



ఆత్మకూరు: ప్రతి మనిషికి ఓ పుస్తకం, ప్రతి ఊరికి ఓ గ్రంథాలయం ఉండాలనే నినాదంతో గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్ ఊరూరా ప్రచారం నిర్వహించారని, వారి కృషితోనే అనేక గ్రంథాలయాలు ఏర్పడ్డాయని లైబ్రేరియన్ ఓంకారం రాజు తెలిపారు. పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాథన్‌ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పుస్తక ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్తార్ సాహెబ్, గంగాధర్, కోటేశ్వరరెడ్డి, లెక్చరర్ వెంకటేశ్వర్లు, విశ్రాంత లైబ్రేరియన్ ఎ.గోవిందరెడ్డి, అసిస్టెంట్ ఎల్.తనూజ, విద్యార్థులు పాల్గొన్నారు.